గౌరవ న్యాయమూర్తి శ్రీ.వి.రామ సుబ్రమణియన్
మరియు

గౌరవ న్యాయమూర్తి శ్రీ. ఎన్. బాలయోగిఎ.ఎస్.నెం.359/2018

**తీర్పు:( శ్రీ.వి.రామ సుబ్రమణియన్.న్యాయమూర్తి ద్వారా )**

తనఖా పై రావాల్సిన సొమ్ము రాబట్టుకొను దావా కొట్టివేయబడుట వలన బాధితుడైన వాది, సి.పి.సి. సెక్షన్ 86 క్రింద అప్పీలుకు వచ్చి యున్నారు.

అప్పీలుదారు తరపున హాజరైన గౌరవ న్యాయవాది శ్రీ.వి.ఎస్.ఆర్. ఆంజనేయులు వాదన వినినాము.

2. ఈ న్యాయస్థానము, ఏకైక ప్రతివాదికి జారీ చేసిన నోటీసులు, "అటువంటి వ్యక్తి లేరు" అను ఆమోదంతో తో తిరిగి వచ్చినది .అందువలన, ఆంధ్రజ్యోతి లోని సంచికలో ప్రచురించడం ద్వారా ప్రత్యామ్నాయముగా అందచేయుటకు ఉత్తర్వు ఇవ్వబడినది.ఆ ప్రకారముగా తేది.13-06-2018 న విజయవాడ వార్తా పత్రిక సంచికలో ప్రచురించబడినది.కానీ, ఆ తరువాత కూడా, ప్రతివాది హాజరు కావటాన్ని కోరుకొనలేదు.

3. ఈ ఇబ్బంది యొక్క స్వభావము పరిమితమైనదనుట దృష్ట్యా, ఈ దావానే పరిష్కరించుటకు తీసుకొనబడినది.

4. ప్రతివాదిని, రూ.45,75,664/-, తదుపరి సంవత్సరమునకు 18% వడ్డితోపాటు చెల్లించుటకు ఆదేశించుచూ ప్రాధమిక డిక్రీ మరియు ప్రకారము డిక్రీ సొమ్ము చెల్లించని యెడల తుది

డిక్రీని కూడా ప్రార్ధించుచూ, అప్పీలుదారుడు, గుంటూరు,IVవ అదనపు జిల్లా న్యాయమూర్తి సమక్షమున ఓ.ఎస్.416/2016 దావాను దాఖలు చేసెనుదావా సమన్లు ప్రతివాది అందుకున్నప్పట్టికీ, ఆయన హాజరుకాలేదు.అందువలన ఆయనను ఎక్స్- పార్టీగా చేసినారు.

5. ఆ తరువాత, అప్పీలుదారుడు తనకు తాను పి.డబ్ల్యు-1గా పరీక్షింపబడినాడు, మరియు (1) తేది. 03-01-1998 గల ఋణపత్రమును ఇ.ఎక్స్.ఎ-1 గాను (2) ప్రతివాది పక్షమున అమలు చేయబడిన క్రయ దస్తావేజును ఇ.ఎక్స్.ఎ-2 గాను మరియు (3) ప్రతివాది అమలు చేసిన హక్కుమూల డిపాజిట్ పత్రమును ఇ.ఎక్స్.ఎ3 గాను దాఖలు చేసెను.

6. ఆస్తి బదిలీ చట్టము, 1882, లోని విభాగము 59 ప్రకారముగా, హక్కుమూల పత్రములను డిపాజిట్ చేయుట ద్వారా, తనఖా పత్రము కొరకు రిజిస్ట్రేషను చేయు అవసరము లేనప్పటికీ, అట్టి పత్రము తప్పని సరిగా సాక్షిచే ధృవీకరించబడవలెను మరియు భారతీయ సాక్ష్యము చట్టము 1872లోని విభాగము 68 ప్రకారముగా ఏ ధృవీకరించిన సాక్షి పరీక్షింపబడనందు వలన, తనఖా నిరూపించబడలేదని ఒక వింత తర్కముపై, విచారణ న్యాయస్థానము పేర్కొనినది.

తనఖా నిరూపితము కానందువలన, సొమ్ము రాబట్టు కొనుటకు క్లెయిమ్, కాల దోషము పట్టినట్లుగా న్యాయస్థానము పేర్కొనసాగినది.ఆసక్తి కలిగించునట్లుగా, ఇ.ఎక్స్.ఎ-1 మరియు ఇ.ఎక్స్.ఎ-3 పై, చేతివేలి ముద్రలు, ఒక్కటే అయినట్లు కనుపించుట లేదని, మరియు, అది ఎడమ చేయిముద్రా లేక కుడి చేయి ముద్రలా అనువిషయము కూడా తెలియచేయబడలేదనియు మరియు అందువలన ప్రార్ధించినట్లుగా దావాలో డిక్రీ ఉండజాలదని, కొనసాగింపుగా న్యాయస్థానము నిర్ణయించినది.

7. విచారణ న్యాయస్థానము, దావాను కొట్టివేసిన విధానమును పురస్కరించుకుని, ఈ క్రింది

వాదాంశములు నిర్ణయించ వల్సియుండునని మేము తలచుచున్నాము:

1) హక్కుమూల పత్రముల డిపాజిట్ ఇ.ఎక్స్-ఎ-3 పత్రమునకు సాక్ష్యము భారతీయ సాక్ష చట్టము విభాగము 68 వలన ధృవీకరణ కావల్సియుండునా ?

2) క్రింది న్యాయస్థానము ఇ.ఎక్స్.ఎ-1 మరియు ఇ.ఎక్స్.ఎ-3లను పోల్చిన విధానము సరియైన దేనా?

## వాదాంశము నెం.1

9. సాక్ష్యము చట్టము, విభాగము 68 యొక్క దృష్టిని,ప్రధమ వాదాంశముగా ఉన్న, ఇ.ఎక్స్.ఎ-3 కి సాక్ష్యము కావల్సియున్నదా అను ప్రశ్నను, ఆకర్షించునా మరియు లేదా?

10. హామీగా ఏర్పాటుచేయు ఉద్దేశ్యముతో, ఋణదాతకు హక్కుమూల పత్రములను అందచేయుట ద్వారా, ధర్మబద్ధమైన తనఖాను పెట్టు ఒక వ్యక్తికి ఆస్తి బదిలీ చట్టము, 1882లోని విభాగము58 (ఎఫ్) అధికారమనిచ్చును. చట్టం యొక్క సెక్షన్ 59 ప్రకారం, తనఖాపెట్టు వ్యక్తి సంతకం చేసిన రిజిస్టర్డ్ దస్తావేజు ద్వారా మాత్రమే తనఖా ప్రభావితమవుతుంది మరియు తనఖా కొరకు అసలు డబ్బు రూ. 100/- లేదా అంతకంటే ఎక్కువ ఉంటే కనీసం ఇద్దరు సాక్షులచే ధృవీకరించబడవలెను.హక్కుమూల దస్తావేజులను(టైటిల్ డీడ్ల ను) డిపాజిటు చేయుట ద్వారా తనఖాకు ఇది వర్తించదు.అందువలన, రిజిస్ట్రేషను గానీ, సాక్షి ధృవీకరణ గానీ, నిజానికి అవసరము లేదు.వాస్తవమునకు, హక్కుమూలపత్రము యొక్క మెమో రాండమ్ డిపోజిట్ నకు, అవసరమగునది

ఏమనగా గతములోని విషయము నమోదు చేయుట.మెమోరాండం ఎలా రూపొందించబడుతుందనే దానిపై చట్టం ద్వారా ఫార్మాట్ కూడా నిర్దేశించబడలేదు.హక్కుమూల పత్రముల యొక్క డిపాజిట్ యొక్క మెమొరాండమ్ పై సాక్ష్యుల ధృవీకరణను చట్టమునకు అవసరము లేనప్పుడు, సాక్ష్యము చట్టము నందలి విభాగము 68ని పిలువవలెనను ప్రశ్నతలెత్తదు.

అందువలన, వాదాంశము నెం.1 అప్పీలుదారుని పక్షమున సమాధానము చెప్పవల్సియుండును.

**వాదాంశము సంఖ్య.2:**

11. ఇ.ఎక్స్.ఎ.1 మరియు ఎ–3లలోని వేలిముద్రలు సరిపోవుట లేదని నిర్ణయించిన క్రింది కోర్టు యొక్క విధానము రెండవ దావాంశము, మరియు అవి ఎడమ చేయివేలి ముద్రలా లేక కుడి చేయివేలి ముద్రలా అనే దానిపై ఎటువంటి ప్రస్తావన లేదని దిగువ కోర్టు నిర్ధారణకు వచ్చింది.

12. సాక్ష్య చట్టములోని విభాగము 73 క్రింద, ఒక కక్షిదారుడు ఆధారపడిన మరియు స్వీకరించబడిన సాక్ష్య పత్రములోని సంతకము, వ్రాత, లేక ముద్రలను సరిపోల్చుట ఒక న్యాయస్థానమునకు సాధ్యమై ఉండగా, చేతి వేలి ముద్రలను సరిపోల్చుట న్యాయస్థానమునకు ఎలా సాధ్యమో, మాకు తెలియుటలేదు. చేతివేలి ముద్రలను సరిపోల్చుట, నిపుణులకు మాత్రమే సాధ్యము, కానీ కేవలం కంటితో మాత్రమే కాదు.“ ఎడమచేయి వేలు కుడిచేయివేలు “అను పదములను తెలియచేయకపోవుట వాస్తవముగా దానికి ఎటువంటి ప్రాముఖ్యము లేదు.అందువలన, విచారణ కోర్టు యొక్క అటువంటి నిర్ణయములు చేయుటలో పూర్తిగామితిమీరినట్లుగా మా యొక్క ఆలోచనతో కూడిన అభిప్రాయము. అందువల్ల, వాదాంశము నెం. 2 కూడా అప్పీలుదారులకు అనుకూలంగా

సమాధానం ఇవ్వడానికి అర్హమైనది.

13. వాదాంశములు నెం.1 మరియు 2 లపై మా పరిశీలనల దృష్ట్యా, మేము అప్పీలును అనుకూలముగా తీర్మానించెడి వారము మరియు ప్రాథమిక డిక్రీని మంజూరు చేసెడివారము. కానీ, ప్రతివాది, విచారణ న్యాయస్థానము సమక్షమున హాజరుకాలేదు మరియు ఎక్స్–పార్టీ చేయబడినాడు ఈ కోర్టు నుండి కూడా నోటీసులు అందచేయబడలేదు. వార్తా పత్రిక ప్రకటన ద్వారా, మాత్రమే, అందచేయబడుట జరిగినది. అందువలన, విచారణ న్యాయస్థానమునకు వ్యాజ్యమును పునర్విచారణ కొరకు త్రిప్పి పంపబడినది,అందువలన ప్రతివాదికి మరొక అవకాశము ఇవ్వబడునని, మా యొక్క అభిప్రాయము.

14. ఆ ప్రకారముగా, అప్పీలు అనుకూలముగా పరిష్కరించబడినది, మరియు విచారణ న్యాయస్థానము యొక్క తీర్పు మరియు డిక్రీ రద్దు చేయబడినవి, మరియు తాజా పరిష్కారము కొరకు వ్యాజ్యము,విచారణ న్యాయస్థానమునకు తిరిగి పంపబడినది.విచారణ న్యాయస్థానము, ప్రతివాది మీద సమన్లను మరొక సారి జారీ చేయవలెను మరియు వ్రాత పూర్వక వాగ్మూలము దాఖలుకు ఆయనకు అవకాశము ఇవ్వవలెను.ఆయన ఈ అవకాశమును వినియోగించుకోనట్లయితే, న్యాయస్థానము చట్ట ప్రకారముగా కొనసాగవలెను. మేము జారీ చేసియున్న పరిష్కారము కొరకు వెనుకకు పంపు ఉత్తర్వు దృష్ట్యా,ఈ అప్పీలులో, అప్పీలుదారుడు చెల్లించియున్నకోర్టు రుసుమును తిరిగి ఇచ్చి వేయవలెను.

ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు లేవు.

15.ఆ క్రమములో, ఇతర దరఖాస్తులు ఏవైనా ఉన్నట్లయితే అవి ముగించబడతాయి.

**న్యాయమూర్తి, వి.రామ సుబ్రమణీయన్**

**న్యాయమూర్తి ఎన్. బాలయోగి**

09 జూలై, 2018.